# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శుక్రవారం 03 మే, 2024, పేజీలు 06


## ఒత్తిడి లేని విద్యాబోధనతో ఉత్తమమైన ఫలితాల సాధన అభినందనీయం..జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,02, సూర్య మేజర్ న్యూస్ :**

ఒత్తిడి లేని విద్యాబోధన విధానంతో 10వ తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో 10వ తరగతి వార్షిక పరీక్షా ఫలితాలలో 10 జి.పి.ఎ. సాధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సి.ఓ.ఈ. ) - బెల్లంపల్లి విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికారి




ఎస్.యాదయ్య, ప్రిన్సిపల్ ఐనాల సైదులు, సీనియర్ ఉపాధ్యాయులు వరమని ప్రమోద్కుమార్, అల్లూరి వామన్రత్తో కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక ఫలితాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ (సి.ఓ.ఈ.) - బెల్లంపల్లి 100 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, సి.ఓ.ఈ. లో 74 మంది విద్యార్థులకు గాను అందరు ఉత్తీర్ణత సాధించగా అందులో 6 మంది విద్యార్థులు అల్లాటి వినయ్, బొల్లం అభినయ్ తేజ్, జాడి జశ్వంత్, చిగిరి వినిల్ కుమార్, జంగంపెల్లి ప్రణయ చరణ్, భుక్య శశివర్ధన్ 10 జి.పి.ఎ. సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలువడం ఆదర్శనీయమని అన్నారు. గురుకులంలో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడమే కాకుండా వారిలో నైపుణ్యాలను పెంపొందించడం జరుగుతుందని, ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడమే కాకుండా ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా యాజమాన్యంతో సహకరిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### - సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 2మే సూర్య మేజర్ న్యూస్**



లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్, హైదరాబాద్ నుండి ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈ.వి.ఎం.,బ్యాలెట్ యూనిట్ల ఎఫ్.ఎల్.సి., ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని సూచించారు.

తరువాయి2లో

## జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు అదనపు బ్యాలెట్లు

### జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,02,సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.). పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు ఈ నెల 13వ తేదీన జరుగనున్న పోలింగ్ కొరకు అదనపు బ్యాలెట్ యూనిట్లు రావడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉండటంతో పాటు అదనపు బ్యాలెట్ యూనిట్లు అవసరం ఉన్నందున ఈ.సి.ఐ.ఎల్. కంపెనీ నుండి జిల్లాకు చేరుకున్న 1 వేయి 800 అదనపు బ్యాలెట్ యూనిట్లను గురువారం జిల్లాలోని నస్పూర్ గల ఈ.వి.ఎం. గోదాములో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ఎన్నికల తహశిల్దార్ శ్రీనివాస్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల సమక్షంలో ప్రథమ స్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలలో జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగనున్న పోలింగ్ కొరకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాకు చేరుకున్న అదనపు బ్యాలెట్ యూనిట్లను ఈ.వి.ఎం. గోదాములో భద్రపరిచి ప్రథమ స్థాయి పరిశీలన చేయడం జరుగుతుందని తెలిపారు. ర్యాండమైజేషన్ పూర్తి అయిన తరువాత ఆయా సెగ్మెంట్లకు కేటాయించిన ప్రకారంగా గట్టి బందోబస్తు ఏర్పాట్లు మధ్య తరలించి స్ట్రాంగ్ రూమ్లలో భద్రపరిచి 24 గంటల పాటు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, 6వ తేదీ వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. ప్రతి అంశాన్ని వీడియో చిత్రీకరించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టారీతినా బ్లాస్టింగ్

- నిబంధనలకు పాతర
- బ్లాస్టింగ్ వల్ల పక్క పంట పొలాలకు వాటిల్లుతున్న నష్టం
- పంట భూమి బీడు భూమిగా మారిన వైనం -
- బెదిరింపులకు పాల్పడుతున్న మైనింగ్ కాంట్రాక్టర్, సిబ్బంది





2 లో

# లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## - సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**మొదటి పేజీ తరువాయి...**

లోక్ సభ ఎన్నికల పోలింగ్ కంటే ముందుగానే 100 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని, సకాలంలో పోలింగ్ ప్రారంభం కావాలని, పోలింగ్ కంటే ముందు మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు పోలింగ్ నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పని చేయని పక్షంలో నూతన యంత్రాలు ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా





కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ తేది సమీపిస్తున్నందున నగదు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి-విజిల్ యాప్ వినియోగంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైలెన్స్ పీరియడ్ లో ఎటువంటి నగదు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలన్స్, వీడియో సర్వేలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. లోక్ సభ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని, పోలింగ్ నిర్వహణ పట్ల సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని సూచించారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్. పి. సురేష్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓటరు సమాచార హక్కుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలను ప్రభావితం చేసే నగదు, మద్యం, కానుకల తరలింపులు నియంత్రిస్తూ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, కంట్రోల్ రూమ్, సి - విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ నిర్ణయిత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు తో పాటు పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### ఇందిరమ్మ కాలనిలో

# తాగు నీటి సమస్యకు పరిష్కారం

## - యధావిధిగా మిషన్ భగీరథ తాగునీటి సరఫరా

**బోథ్ మే 02 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ నియోజకవర్గంలోని నేరడగొండ మండలం "ఇందిరమ్మ కాలనీలో తాగు నీటి ఎద్దడి"అనే శీర్షిక సూర్య దిన పత్రికలో గురువారం ప్రచురించబడింది.అట్టి కథనానికి స్పందించిన మిషన్ భగీరథ అధికారులు. వెంటనే రంగంలోకి దిగి ,ఏర్పడిన సమస్యను మరమ్మత్తులు చేయించి,వెంటనే ఇందిరమ్మ కాలనీలో మిషన్ భగీరథ నీటిని సరఫరా చేయించి సమస్యను తొలగించారు. అనంతరం మిషన్

**సూర్య కథనానికి స్పందించిన అధికారులు.**



భగీరథ,అధికారులు డిఇఇ ఎం.దేవయ్య, గ్రిడ్ డిఇఇ కే.వెంకటేష్, ఆరబ్ల్యూఏఎస్,ఏఇఇ షేక్ ఫిరోజ్, కలసి ఇందిరమ్మ కాలని సందర్శించారు,ఇంటింటికి తిరుగుతూ సరఫరా అవుతున్న నీటిని పరిశీలించారు.తాగు నీటి సమస్యను పరిష్కరించిన అధికారులను, కాలని వాసులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.వేసవి దృశ్య కాలనిలో నీటి సమస్య తలెత్తకుండా, అధికారులు దృష్టి పెట్టాలని కాలని వాసులు కోరారు.వారి వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి రాఘువ,సిబ్బంది ఉన్నారు.

# భాష ఏదైనా భావమొక్కటే ప్రతి ఒక్కరు ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి

## .... తాసిల్దార్ రాజ్ మోహన్

**తలమడుగు,మే 02 సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 13 జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని.. రాష్ట్ర ఎన్నికల కమిషన్. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని సుంకిడి. తలమడుగు. బరంపూర్ .కుచలాపూర్. కజ్జర్ల దేవాపూర్.. తదితర గ్రామాల్లో. ఓటు హక్కు వినియోగంపై.. మరాఠీ హిందీ గోండి తెలుగు. తదితర భాషల్లో.. ఓటు హక్కు వినియోగం పై ప్రచారం నిర్వహించారు.. అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం.. మహారాష్ట్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉండడంతో మండలంలో ఎక్కువమంది.. ఆదివాసులు. గొండ్స్. మరాఠా తదితర భాష మాట్లాడే వారు . ఉండడంతో. వారికి ఓటు హక్కు వినియోగంపై ఆయా భాషల్లో అవగాహన కల్పించడం జరిగిందని. తాహాసిల్దార్ రాజమోహన్ కోరారు అదేవిధంగా. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.మండలంలో 27,650 మంది ఓటర్ల గాను 43 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున.. రాష్ట్ర ఎన్నికల కమిషన్.. సాయంత్రం 6 గంటల వరకు.. ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని. ఈ అవకాశాన్ని ఓటరు మహాశేయులు. సద్వినియోగ పరచుకోవాలని సూచించారు.. ఇందులో ఎంపీఓ వినోద్ కుమార్. పంచాయతీ కార్యదర్శి. రెవెన్యూ సిబ్బంది. ఓటర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# ఇష్టారీతినా బ్లాస్టింగ్

**ముధోల్, మే02 ,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రం నుండి విట్టోలి గ్రామానికి వెళ్లే దారిలో పాచవ్వ గుట్ట వద్ద 425 గల సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో గత కొన్నేళ్లుగా గాయత్రీ మినరల్స్ పేరిట మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నాయి. ఎలాంటి భద్రత చర్యలు చేపట్టకుండా మైనింగ్ తవ్వకాలు జరుపుతున్నారు.అనుమతులు ఏ మేరకు ఉన్నాయో కానీ



వందల ఫీట్ల లోతు తోడుతున్నారు. పని ప్రదేశంలో అనుమతుల ప్రకారం చేపట్టవల్సిన చర్యలు ఏ మాత్రం కనుచూపు మేర కూడా కనబడవు.పని ప్రదేశంలో ఉండాల్సిన వర్క్ ఆర్డర్ కాపీ ఉండదు. గతంలో స్థానిక గ్రామభివృద్ధి కమిటీ వారు అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని తమ గ్రామ సంపదను నిబంధనలకు విరుద్ధంగా కొల్లగుడుతున్నారని అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాలని పనిని అపి వేశారు. అయిన వారు ఎవరిని బేఖాతరు చేయకుండా వారి పనులు నిత్యం చేస్తున్నారు.వీరు చేపడుతున్న మైనింగ్ ప్రదేశంలో ఎవరికీ ఎలాంటి సమాచారం తెలుపకుండా బ్లాస్టింగ్ చేస్తారని పక్కనున్న వ్యవసాయ దారులు ఆరోపిస్తున్నారు. ఇక మైనింగ్ అధికారులు ఎప్పుడొచ్చి దీన్ని చూస్తారో లేక కాంట్రాక్టర్ కి చుట్టం ల వ్యవహారిస్తారో వారి తీరు అర్థం కావడం లేదు. మైనింగ్ అధికారుల అండతోనే ఇదంతా కొనసాగుతుందేమోనని పలువురు ఆరోపిస్తున్నారు. ఇతరుల నష్టాలపై సంబంధం లేకుండా తమకు అడ్డె ఎవరు లేరని తోడేళ్ల లాగా చుట్టూ భద్రత లేకుండా తోడి కోట్లల్లో దందా నడుపుతున్నారు.చుట్టూ పక్కల వ్యవసాయ దారులు తమకు నష్టం జరుగుతుందని తెలిపే ప్రయత్నం చేయగా అక్కడున్న కాంట్రాక్టర్,వారి సిబ్బంది బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బ్లాస్టింగ్ జరపడంతో అక్కడున్న చుట్టూ పక్కల వ్యవసాయ చేనులలో పెద్ద పెద్ద రాళ్లు పడి పంట పండించుకోవడానికి వీలు లేకుండా బీడు భూములుగా మారే ప్రమాదం వాటిల్లింది.ఇంత పెద్ద మొత్తంలో నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ జరిగితే స్పందించే అధికారులు కరువయ్యారు. ఇక్కడ చేపడుతున్న బ్లాస్టింగ్ స్థానిక ఎస్సై ని అడగ్గా ఇది తమ పరిధిలో రాదని దాటవేస్తున్నారు.క్వారీ పక్కనున్న వ్యవసాయ దారుడు తమకు న్యాయం చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కి ఫిర్యాదు చేశాడు. దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ విట్టల్ తెలిపారు.

### బ్లాస్టింగ్‌తో పండించే భూమి బీడు భూమిగా మారింది

### - క్వారీ పక్కగల వ్యవసాయ రైతు

పాచవ్వ గుట్ట వద్దనున్న క్వారీ లో ఇష్టమొచ్చినట్లుగా బ్లాస్టింగ్ జరుపుతున్నారు. వాళ్లు జరిపే బ్లాస్టింగ్ తో తమ పంట పొలాల్లో రాళ్లు పడుతున్నాయి. దాంతో పంట పండించే భూమి బీడు భూమిగా మారింది. ఉన్న బోరు బావుల్లో రాళ్లు చేరి నిరూపయోగంగా మారాయి. బ్లాస్టింగ్ తో తమకు తీవ్ర నష్టం జరుగుతోందని మైనింగ్ చేపడుతున్న సిబ్బందిని వేడుకోగా బెదిరింపులకు గురి చేస్తున్నారు.ఎలాంటి కనికరం అడ్డు అదుపు లేకుండా ఎప్పుడంటే అప్పుడే బ్లాస్టింగ్ చేస్తున్నారు. చుట్టూ పక్కల ప్రాంతాల వారికీ కనీస సమాచారం అందించడం లేదని దీంతో ఎప్పుడేం జరుగుతుందోనని భయాందోళన కలుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు వీరిపై దర్యాప్తు జరిపి తమకు తగు న్యాయం చేయాలని కోరారు.

## మా అమ్మానాన్న ఫౌండేషన్ ద్వారా
## విశేషా సేవలందిస్తున్న ఆంజనేయులు

**లోకేశ్వరం,మే 02,సూర్య మేజర్ న్యూస్**



లోకేశ్వరం మండలం దర్మోరా గ్రామానికి చెందిన మా అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్ ఎం.ఆంజనేయులు తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో ఎలాంటి ఆధరణ లేని నిరుపేదలకు, యాచకులకు దాదాపు 15 మందికి బట్టలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మానవసేవే-మాధవసేవ" అనే దృక్పథంతో తన ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవలందిస్తానని తెలిపారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఘనంగా సన్మానం



**భైంసా,మే 02,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన సృజన గడపాలే,నాగవర్ధన్ పవార్ ను బైంసా డివిజన్ టీమ్ కార్యవర్గము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్ జాడే మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి పదవులు సాధించి సమాజానికి సేవ చేయాలని,కష్టపడి చదివే వారికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలియజేశారు.అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు.అంతేకాకుండా ఎస్సీ,ఎస్టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ధర్మాజీ చందనే రాహుల్ నగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందజేశారు . ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పుండలిక్ గుండె రావు,ఆర్థిక కార్యదర్శి కె.రమేష్,ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్,రావుల గంగన్న,గౌరవ అధ్యక్షులు సూర్యదాస్ మహాడే,సదానంద షహనే, పోతన్న గుండె రావు,గంగాధర్ దగ్డే,పాండురంగ జాదవ్, నాగన్న సంజీవ్,గౌతం,బాపూరావు సారనాథ్,లక్ష్మణ్ కథం,ప్రసాద్ షహనే,అంబదాస గడపాలే,సుభాష్ పవార్,మొదలగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య 16వ వర్ధంతి సందర్భంగా పలువురు నివాళులు



**మంచిర్యాల టౌన్,మే 2,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాలలో పట్టణంలో తెలంగాణ బీసీ జాగృతి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చుంచు లక్ష్మయ్య 16వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.చుంచు లక్ష్మయ్య చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాల్సిందిగా బీసీ కుల సంఘాలను కోరారు .ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల ఆకాంక్ష అయినటువంటి బీసీ కుల గణన, చట్టసభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ ఇచ్చేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ బీసీ యువతి, యువకులకు బీసీ కార్పొరేషన్ లోన్లు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్యకై కార్పొరేషన్ లోన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.బీసీల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేంతవరకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలపై నిరంతరం బీసీ సమాజం పోరాటం చేస్తూనే ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో చెంచు లక్ష్మయ్య మనవడు డాక్టర్ చుంచు రాజు కిరణ్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏదునూరి రమేష్ ,ప్రధాన కార్యదర్శి మంచర్ల సదానందం,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పోట్టాల మల్లేష్,జనరల్ సెక్రటరీ బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు పెద్ద పెల్లి సూరన్న,కోశాధికారి సల్లా విజయ్ కుమార్,కార్యదర్శి,వెన్నంపల్లి రవీందర,బద్ది శ్రీనివాస్,కార్యదర్శి బిరుద రాజు,శ్రీధర్ రాజు,నరెడ్ల జై ,బొజ్జ శ్రీనివాస్,సందె ప్రభాకర్,బీసీ సీనియర్ నాయకులు కొంతం రాజు,పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆకుతోట పద్మ దేవి ,మహిళా ప్రధాన కార్యదర్శి వీణవంక నాగలక్ష్మి ,బిరుద రాజు,విజయ పాలుగోన్నారు.

## జిల్లా విద్యాధికారిని సన్మానించిన కుంటాల పాఠశాల ఉపాధ్యాయ బృందం

**నిర్మల్,మే 02,సూర్య మేజర్ న్యూస్**

పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే మరోసారి మొదటి స్థానంలో నిర్మల్ జిల్లా నిలిచినందుకుగాను గాను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి ని కుంటాల పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా శాలువాతో అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డీఈవో నిరంతర పర్యవేక్షణ,ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు.అలాగే విద్యార్థులను ప్రత్యేక తరగతుల ద్వారా పరీక్షల పట్ల అవగాహన కల్పించడం,నిరంతరంగా మూల్యాంకనం చేయడం,ఉపాధ్యాయులు అంకితభావంతో విధులను నిర్వహిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడం,ప్రత్యేక తరగతుల ద్వారా నిరంతరంగా శ్రద్ధ తీసుకోవడం ద్వారా అత్యున్నతమైన ఉత్తీర్ణత శాతాన్ని పొందడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా పదవ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ధర్మాజీ చందనే, కుంటాల జడ్పీఎస్ పాఠశాల ఉపాధ్యాయులు చంద్రనాగకాంత్ ,ఎస్.గంగాధర్,రతన్ కుమార్,లక్ష్మణ్,సాహెబ్‌రావ్,ఎం.డిముఖిమ్,తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద పాలిటెక్నిక్ కళాశాల పై జాతీయ విద్యార్థి సమైక్య ఫిర్యాదు

**మంచిర్యాల టౌన్,మే 2,సూర్య మేజర్ న్యూస్ :**



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్‌లో గల వివేకానంద పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అర్ధాంతరంగా కళాశాలను తీసివేయడం వల్ల అందులో చదువుతున్న దాదాపు 15 మంది విద్యార్థులు దిక్కు తోచక ఎటు వెళ్లాలో తెలియక చదువుకు దూరం అయ్యే ప్రమాదంలో ఉంది అని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ అన్నారు.కళాశాల యాజమాన్యాలు మాత్రం అమాయకులైన తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి విద్యార్థులకు అర్ధాంతరంగా కళాశాల తీసివేస్తూ ఎన్‌ఓసి. సర్టిఫికెట్ జారీ చేసి ఆ సర్టిఫికెట్లో కళాశాలకు సంబంధం లేకుండా దాదాపు 150 మంది విద్యార్థులకు ఆరోగ్యం సహకరించడం లేదని రాసి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుంది,ఆ సర్టిఫికెట్ తీసుకొని మరొక కళాశాల జాయిన్ అవ్వడానికి వెళ్తే అక్కడి యాజమాన్యాలు విద్యార్థులను చేర్చుకోకపోగా విద్యార్థులను మేనేజ్మెంట్ రూపంలో అడ్మిషన్ కమ్మని చెప్తున్నారాని,మరి కొన్ని కళాశాలలో సంబంధిత కోర్సులకు సీట్లు లేవని చెప్తున్నారు అని తద్వారా విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు చదువుదూరమయ్యే ప్రభావం పడుతుందని అన్నారు.ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ అధికారిదృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ వారు ఎలాంటి సర్టిఫికెట్ల జారీ చేయడం లేదని చెబుతున్నారు. కళాశాలను కూడా ఇంకా ప్రభుత్వ రికార్డుల్లో ఉంది,రద్దు చేయలేదని కళాశాల కొనసాగుతుందని విద్యార్థులు వారే వెళ్లేందుకు కళాశాలలో ఎన్‌ఓసి. ఇవ్వడానికి అధికారం లేదని చెప్తున్నారు,ప్రతి విద్యార్థి వివేకానంద కళాశాలలోనే చదువుకోవాలని తెలిపారు. ఎవరు కూడా కళాశాల మారవద్దని కళాశాల యాజమాన్యంతో అధికారులు మాట్లాడడం జరిగిందని అన్నారు.తల్లిదండ్రులు విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడకూడదని అదే కళాశాలలో ప్రతి ఒక్కరూ చదువుకోవాలని తెలిపారు అన్నారు,అంతేకాకుండా భవిష్యత్తులో కళాశాల ద్వారా ఏదైనా సమస్య ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని సూచించినట్లు తెలిపారు.

## భైంసాలో ఘనంగా "మే"డే దినోత్సవం కార్యక్రమం

**భైంసా,మే 02,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ఐలమ్మ గద్దె వద్ద జన సేన పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకేట మహేష్ బాబు,వంచిత్ బహుజన్ అగాడి జిల్లా నాయకులు దేవిదాస్ హస్డ్ వారు మాట్లాడుతూ మేడే కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టడం సరైంది కాదని.ఇది ప్రతి కార్మికుడి దృఢ సంకల్పం,ఎంతో మంది ప్రాణత్యాగాల నుంచి కేవలం వారి హక్కుల కోసమే ఉద్భవించిందని అన్నారు. అలాగే నిద్ర లేవక ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు, ఆటో కార్మికులు,తదితర కార్మిక వర్గం మానవుడి సౌకర్యవంతమైన జీవితంలో సమాజ గతిని పురోగతిని శాసించేదిగా మారిందని అన్నారు.మే1న పోలీసుల కాల్పుల్లో ప్రాణాలు వదిలినవారి త్యాగం"మే"డే కి పునాది వేసిందని గుర్తుచేయడం జరిగింది. అనంతరం కార్మికులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీను,రాజు,అక్రం,భూమేష్, భోజన్న,దేవన్న తదితరులు పాల్గొన్నారు.



### జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో
## సత్తా చాటిన బాసర విద్యార్థి

**బాసర,మే 02,సూర్య మేజర్ న్యూస్**



బాసర మండల కేంద్రానికి చెందిన జాదవ్ సూర్యకాంత్ పటేల్-సమత దంపతుల కుమారుడు జాదవ్ సాయి రుగ్వేద్ జేఈఈ మెయిన్స్ 2024 ఫలితాల్లో 99.7% మార్కులతో జాతీయ స్థాయిలో 4860 వ ర్యాంకును సంపాదించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా విద్యార్థిని బాసర గ్రామ ప్రజలు అభినందించారు.

### వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను
## సమర్థవంతంగా నిర్వహించాలి
### - జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు



**మంచిర్యాల ,02మే, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 31వ తేద వరకు జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు సమావేశం ఏర్పాటు చేసి శిక్షణలో తీసుకోవలసిన జాగ్రత్త, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, శిబిరాలలో పిల్లలకు త్రాగునీటి వసతి కల్పించాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, అవసరం అయితే వైద్య సిబ్బందిని సంప్రదించాలని, క్రీడా ప్రదేశంలో అన్ని వసతులు ఏర్పాటు చేసి శిక్షణ అందించాలని తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు ఉదయం 6 గం.ల నుండి 8 గం.ల వరకు, సాయంత్రం 5 గం.ల నుండి 7 గం.ల వరకు శిబిరం నిర్వహించాలని, శిక్షణకు హాజరయ్యే పిల్లల సంరక్షణ బాధ్యతగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## బీకాం విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 2 సూర్య మేజర్ న్యూస్**

జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం బీకాం విద్యార్థులకు ఆదాయపు పన్నుపై విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత గారు తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, కే సాయినాథ్ అండ్ కో సీఏ హాజరై ఆదాయ పన్నుపై అవగాహన కల్పించారు.


### పన్నులపై అవగాహన

ఈ సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాలకు సంబంధించి ఆదాయానికి అనుగుణంగా పన్నులు ఏ విధంగా కట్టవలసి ఉంటుందో క్లుప్తంగా వివరించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా బీకాం విద్యార్థులు కామర్స్ సంబంధిత అంశాలు, పన్నులు తదితర విషయాలపై సవివరంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు పైడాకుల రవి, ఓ కిషన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండాకాలం బాబోయి.!
### - ఎల్లో అలర్ట్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**బోథ్ మే 2, సూర్య మేజర్ న్యూస్,**

గత కొద్ది రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఎండలను దృష్టిలో ఉంచుకోని రాష్ట్ర ప్రభుత్వం ఎల్లో అలర్ట్ ను ప్రకటించింది. ఈ సమయంలో బయటకు వెళ్తే, వడదెబ్బ తగలడం పక్కా. ఎండలో ఎలాంటి జాగ్రత్తలు పాటించకుండా తిరిగితే శరీరం అదుపు తప్పుతుంది. గత రెండు రోజులుగా మండలంలో పదుల సంఖ్యలో మనుషులు వడదెబ్బకు గురవుతున్నారు ఉష్ణో గ్రతను నియంత్రించే వ్యవస్థ బలహీనపడి




వడదెబ్బకు గురవుతారు. చాలామంది బయట తిరిగితేనే వడదెబ్బ తగులుతుందని భావిస్తారు. అయితే, ఇంట్లో కుర్చున్నవారికి కూడా వడదెబ్బ తగులుతుంది. ఇంట్లో ఎక్కువ వేడి, ఉక్కపోత ఉన్నప్పుడు శరీరంలో నీటి శాతం తగ్గిపోయి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉంది. శరీ ఉష్ణో గ్రత పెరిగి కళ్ళు నలతగా ఉన్నట్టు ఉంటే డాక్టర్ ను సంప్రదించండం మంచిది

### వడదెబ్బ యొక్క లక్షణాలు

ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల గుండె లయ తప్పుతుంది. శరీరంలోని శక్తినంతా పీల్చేసిన అనుభవం కలుగుతుంది. మెదడు కూడా సమతుల్యత తప్పుతుంది. ఈ పరిస్థితిని తట్టుకోలేకపోతే మరణాలు సంభవిస్తాయి.. వడదెబ్బ వల్ల శరీరంలోని నీటి శాతం కోల్పోతారు. చెమట పట్టడం నిలిచిపోతుంది. నాడి వేగం పెరుగుతుంది. శరీరం అదుపుతప్పుతుంది. మెదడు స్వాధీనంలో ఉండకపోవడం వల్ల గందరగోళానికి గురవ్వుతారు. కళ్ళు మసకబారుతాయి. వెంటనే నివారణ చర్యలు చేపట్టకపోతే కోమాలోకి జారుకుంటారు. శరీరంలోని రక్త కణాలు కుంచించుకుపోవడం వల్ల కిడ్నీలు, లివర్ దెబ్బతింటాయి. వడదెబ్బ యాక్సిడెంట్ లాంటిది.. అనుకోకుండా సంభవిస్తుంది. పిల్లలు, వృద్ధులపై ఎక్కువ ప్రభావం వృద్ధులు, చిన్నారులు, క్రీడాకారులు, గర్భిణీలు, బాలింతలపై ఎండ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. దీర్ఘకాలిక వ్యాధులు, స్థూలకాయులు, మద్యం ఎక్కువగా తాగేవాళ్లు, అతిగా ఔషదాలు తీసుకొనేవారు సైతం జాగ్రత్తగా ఉండాలి. వేసవిలో ఎక్కువ సేపు ఎండలో పనిచేసే కూలీలు, కార్మికులు, ఉద్యోగులు చాలా జాగ్రత్తగా ఉండాలి. శరీరంలో నీటి శాతం లోపిస్తుంది. శరీరం అదుపుతప్పుతుంది. నీరసంగా అనిపిస్తుంది. కొందరికి కళ్ళు లాగుతాయి. తలనొప్పి వస్తుంది. వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉంటే వాంతులు, విరేచనాలు ఏర్పడతాయి. శరీర ఉష్ణోగ్రత బాగా పెరుగుతుంది. జ్వరం ఏర్పడుతుంది. దాహం ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, మతి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### వడదెబ్బ తగల కుండా పాటించాల్సిన జాగ్రత్తలు

వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. విశ్రాంతి తీసుకోవాలి. వడదెబ్బ తగిలిన వ్యక్తిని చల్లని ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. శరీరాన్ని ఐస్ లేదా నీటితో తుడవాలి. వెంటనే వైద్యుడి వద్దకు వెళ్లాలి. వడదెబ్బ తగలకుండా ఉండాలంటే ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు క్యాప్? పెట్టుకోవాలి. గొడుగు తీసుకెళ్లాలి. రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. నూనె పదార్థాల వాడకం తగ్గించాలి. వేసవిలో శీతల పానీయాలు అంత మంచివి కాదు. వాటికి బదులు కొబ్బరి బోండాం, మజ్జిగ తాగండి. వడదెబ్బ వల్ల కళ్ళు పొడిబారే అవకాశం ఉంది. కాబట్టి బయటకు వెళ్ళేప్పుడు తప్పకుండా సన్గ్లాసెస్ పెట్టుకోవాలి. బయటకు వెళ్ళేప్పుడు తప్పకుండా నీళ్ల బాటిల్ లేదా ఓఆర్ఎస్ వెంట తీసుకెళ్లండి. మధ్యాహ్నం 1 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగకూడదు.

## రోడ్డుపైనే పార్కింగ్
### - ఇబ్బందులు పడుతున్నా మండల వాసులు



**వాంకిడి, మే 2,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని ప్రధాన మార్కెట్ ఏరియాలో ద్విచక్ర వాహనాలు రోడ్డు పైనే పార్కింగ్ చేస్తుండటంతో మండల వాసులు, ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దుకాణాల ముందు



వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. ప్రతీ గురువారం మండల కేంద్రంలో వార సంత నిర్వహిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య ఎక్కువవుతుంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు సైతం టార్గెట్లు సరిపడ చాలన్లు వేసి వదిలేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

## ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ పై సమీక్ష

**శ్రీరాంపూర్, మే 2, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జీఎం బి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్పత్తి ఉత్పాదకత రక్షణ పై సమీక్ష సమావేశం గురువారం ఏరియా అధికారులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఏరియాలో ఉన్న భూగర్భ, ఉపరితల గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యల పైన, ఉద్యోగుల సంక్షేమం సంబంధించిన ప్రతి అంశాన్ని ఎల్లవేళలా పర్యవేక్షిస్తుండాలని ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఉద్యోగులకు అందించవలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఉండాలని వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉద్యోగులకు తగినన్ని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు నిల్వ ఉంచుకొని ఉద్యోగులకు అందిస్తూ ఉండాలని తెలియజేశారు, అలాగే 2024 - 25 ఆర్థిక సంవత్సర ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి తీసుకోవాల్సిన అన్ని ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టూ జిఎమ్ వి పురుషోత్తమ రెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, ఉపరితల గనుల ప్రాజెక్టు ఆఫీసర్లు ఎం శ్రీనివాస్, టి శ్రీనివాస్, ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, శ్రీరాంపూర్ ఏరియా ఏజెంట్లు గోపాల్ సింగ్, రాముడు, డీజీమ్ పర్ పి అరవింద రావు, డిజిఎం ఐఇడి చిరంజీవులు ,డాక్టర్ రమేష్ బాబు, అన్ని గనుల విభాగాల అధిపతులు అన్ని గనుల మేనేజర్లు గ్రూప్ ఇంజనీర్లు, సంక్షేమ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారులకు విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలి

### - విద్యుత్ అధికారులకు ఎన్ పీ డీ సీ ఎల్ సీజీఎం రాజు చౌహాన్




**బెల్లంపల్లి, 2, సూర్య మేజర్ న్యూస్:**

వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువ ఉన్నందున విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాచేయాలని ఎన్ పీ డీ సీ ఎల్ చీఫ్ ఇంజనీర్ మంచిర్యాల జిల్లా నోడల్ అధికారి రాజు చౌహాన్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం బెల్లంపల్లి డివిజన్ లో బెల్లంపల్లి, కన్నెపల్లి , నెన్నెల ఆ నీల్వాయి తదితర సబ్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బెల్లంపల్లి డివిజన్ లో 26 మెగావాట్ల విద్యుత్తు వాడకం గత ఏడాది ఉండగా ఈ ఏడాది 35 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు. బెల్లంపల్లి డివిజన్లో అదనపు విద్యుత్ వినియోగం కొరకు కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లోని రెబ్బెన, వంకులం తిర్యాని సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ ను తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా నెన్నెల ,వేమనపల్లి మండలాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు మంచిర్యాల నుంచి ఆవడం, లక్ష్మి పూర్ ,సబ్ స్టేషన్ల కుప్రత్యేక విద్యుత్తు ఇంటర్ లింక్ లైన్ ఏర్పాటు కొరకు ప్రతిపాదనలు అధికారులు పంపారని ఆయన తెలిపారు. అంతే కాకుండా సిస్టం ఇంప్రూ మెంట్ లో భాగంగా బెల్లంపల్లి పట్టణం లో ఆవడం, లక్ష్మిపూర్ ,ఆకెనపల్లి,చిత్తాపూర్, ఆవడం లలో 600 కే వీ ఏ ఆర్ లోడ్ కెపాసిటర్లు ఏర్పాటు చేయనున్నట్లు సీ జీ ఎం పేర్కొన్నారు. వీటి ద్వారా లోడ్ కంట్రోల్ చేయడం తో పాటు విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం ఉండదన్నారు. ఆయన వెంట బెల్లంపల్లి డివిజన్ డివిజనల్ ఇంజనీర్ బానోతు రాజన్న, ఏ డీఈలు కె శ్రీనివాస్,రాంచందర్,ఏఈలు బొంకూరు శ్రీనివాస్,రాం మనోహర్ తదితరులు ఉన్నారు.

### కాంగ్రెస్ కండువా కప్పుకున్న సునార్కర్ రాంబాబు

**మందమర్రి టౌన్, మే 2, సూర్య మేజర్ న్యూస్.**

నేతకాని మహార్ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నేత సునార్కర్ రాంబాబు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ నేత దుర్గం నరేష్ ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో గురువారం తిరిగి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే వివేక్ తనయుడు గడ్డం వంశీ కృష్ణ గెలుపునకు కృషి చేస్తానని తెలిపారు. బడుగు బలహీనవర్గాలు, దళితులు, ఆదివాసుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, అంబేద్కర్ ఆశయాల సాకారం కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తోందన్నారు. అన్ని రంగాల్లో దళితులకు, ఆదివాసులకు, బలహీనవర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తూ వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే పథకాలన్నీ, నిత్యం ప్రజల సంక్షేమ కోసం కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే పని చేస్తుందన్నారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలిస్తే పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతకాని సేవా సంఘం నాయకులు దుర్గం పోశం, దుర్గం రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

**కడెం,ఏప్రిల్ 2, సూర్య మేజర్ న్యూస్. :**

నర్సరీలలో పెంచుతున్న మొక్కల సంరక్షణకు ఈ వేసవిలో ప్రత్యేక



చర్యలు చేపట్టాలని డీఎల్పిఓ రమేష్ సూచించారు. గురువారం రోజున నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొండుకూరు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం స్థానిక సెగ్రిగేషన్ షేడ్,స్మశాన వాటికను,గ్రామ నర్సరీని,కొత్త మద్దిపడగ నర్సరీని సందర్శించి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ వేసవిలో మొక్కలకు సకాలంలో నీటిని అందిస్తూ వాటి సంరక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కడెం ఎంపిఓ కవి రాజు పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి, యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 2 సూర్య మెజార్ న్యూస్ .**

బెల్లంపల్లి రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ అధ్యక్షుడు, మంద రవికుమార్ రాష్ట్ర అధికార ప్రతినిధి దార మధు, ఆదేశాల మేరకు గురువారం కాసిపేట మండల్ సోమ గూడెం లో అంజనీపుత్ర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమస్యల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 7 తేదీ గోదావరిఖని ఎన్టిపిసి లో జరగబోయే ఆటో డ్రైవర్ల హక్కుల సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో మహాసభను విజయవంతం, చేయాలని ప్రతి ఒక్క డ్రైవర్ ఇందులో పాలు పంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్య మనందరి కోసమని రాష్ట్ర ప్రభుత్వాలు మనలను పట్టించుకోవడంలేదని, అందుకే మనమందరం కలిసి ప్రభుత్వం దిగివచ్చే వరకు పోరాటాలు చేయాలని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బికాం విద్యార్థులకు విస్తరణ ఉపన్యాసం - ఆదాయ పన్నుపై అవగాహన

**బెల్లంపల్లి, మే 2, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉదయం బీకాం విద్యార్థులకు ఆదాయపు పన్నుపై విస్తరణ ఉపన్యాసం నిర్వహించారు. కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత గారు తెలిపారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్, కే సాయినాథ్ అండ్ కో సీఏ గారు హాజరై ఆదాయ పన్నుపై అవగాహన కల్పించారు.

### పన్నులపై అవగాహన

ఈ సందర్భంగా సమాజంలోని వివిధ వర్గాలకు సంబంధించి ఆదాయానికి అనుగుణంగా పన్నులు ఏ విధంగా కట్టవలసి ఉంటుందో క్లుప్తంగా వివరించారు. ఆదాయపు పన్ను చట్టం 1961 గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా బీకాం విద్యార్థులు కామర్స్ సంబంధిత అంశాలు, పన్నులు తదితర విషయాలపై సవివరంగా అవగాహన కలిగి ఉండాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పి. శ్రీలత, కామర్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కాంపల్లి శంకర్, అధ్యాపకులు పైడాకుల రవి, ఓ కిషన్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పరచుకోండి - జీఎం మనోహర్



**మందమర్రి టౌన్, మే 2, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి వర్క్స్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ)ఆధ్వర్యంలో నిర్వహించు వేసవి క్రీడ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. గురువారం ఏరియాలోని రామకృష్ణాపూర్, సోమగూడెం, బెల్లంపల్లి, మందమర్రి లలో క్రీడా శిబిరాలను గురువారం ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కోచింగ్ క్యాంపుల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, కోచింగ్ క్యాంప్ లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాలీబాల్, బాస్కెట్బాల్, ఫుట్బాల్, అథ్లెటిక్స్ తదితర క్రీడలలో పిల్లలకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడలతో పిల్లలకు శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. శిక్షకులకు శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన కోచ్ లను నియమించడం జరిగిందని, ప్రతి ఒక్కరు చక్కగా క్రీడలలో రాణించాలని సూచించారు. 25 రోజులపాటు క్రీడా శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం శిక్షణకు సంబంధించిన ఆటవస్తువులను కోచ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షులు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, క్రీడల గౌర కార్యదర్శి ఎం కార్తీక్, క్రీడల సమన్వయకర్త ఏ రవికుమార్, జనరల్ కెప్టెన్ టి చిన్నయ్య, మైదానం ఇంచార్జ్ నస్పూర్ తిరుపతి, పిఈటి లు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి- సీఐ కే శశిధర్ రెడ్డి

**మందమర్రి టౌన్, మే 2, సూర్య మేజర్ న్యూస్.**

రానున్న పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐజి, ఐపిఎస్, మంచిర్యాల డిసిపి అశోక్ ఐపిఎస్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ల ఆదేశాల మేరకు గురువారం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో కేంద్ర (బిఎస్ఎఫ్) బలగాలు, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సింగరేణి ఏరియా జిఎం కార్యాలయం నుండి ఇల్లందు క్లబ్ మీదుగా పాత బస్టాండ్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు భద్రత భావం కలిగించేలా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు, భయభ్రాంతులకు లొంగకుండా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ రాకేష్ మిశ్రా, పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, బిఎస్ఎఫ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com



# ఈ.వి.ఎం. కమీషనింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల ప్రతినిధి,02 మే,సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో జరుగనున్న ఎన్నికల నిర్వహణలో ఈ.వి.ఎం. కమీషనింగ్ ప్రక్రియ పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సహాయ రిటర్నింగ్ అధికారులు, తహశిల్దార్లు, సెక్టార్ అధికారులు, హోమ్ ఓటింగ్, ఫెసిలిటేషన్ సెంటర్ సిబ్బందికి ఈ.వి.ఎం. కమీషనర్, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్, పోలింగ్ డే, ఎన్నికల సంబంధిత అంశాలపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), 003-బెల్లంపల్లి (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.రాహుల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, 004 -మంచిర్యాల శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి (ఎల్.ఎ., ఆర్%డ%ఆర్), 002-చెన్నూర్ (ఎస్.సి.) శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి డి.చంద్రకళతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో జరుగనున్న లోక్ సభ ఎన్నికలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బంధీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పోలింగ్ రోజున చిన్న పొరపాటు కూడా జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్, వి.వి. ప్యాట్లను అనుసంధానించడంపై అందించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఇద్దరు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ ప్రక్రియ నిర్వహించిన అనంతరం పోలింగ్ ప్రారంభించాలని, మాక్‌పోల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును పరిశీలించాలని, ఏమైనా సమస్య ఉన్నట్లయితే సంబంధిత ప్రిసైడింగ్, సెక్టార్ అధికారులకు సమాచారం అందించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రిసెప్షన్ కేంద్రాల వద్ద కౌంటర్ల వారిగా పోలింగ్ కేంద్రాల కేటాయించాలని, ప్రతి కౌంటర్కు ఒక ప్రత్యేక అధికారి, సాధారణ అధికారిని నియమించాలని, ఎన్నికల సంబంధిత సామాగ్రి, ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్లు, బ్యాటరీలు, పేపర్లు, 17-సి, ప్రిసైడింగ్ అధికారి నివేదికలు, డైరీ నిర్వహణ తదితర ప్రతి అంశాన్ని పరిశీలించాలని, రిసెప్షన్ కేంద్రం వద్ద ఆహారం, త్రాగునీరు ఇతరత్రా అన్ని రకాల సదుపాయాలు కల్పించే విధంగా సహాయ రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని, పోలింగ్ రోజున విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బందిని తీసుకురావడం, తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చడం అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. 85 సం?ల వయస్సు పైబడిన వయోవృద్ధులు, పోలింగ్ కేంద్రాలకు రాలేని దివ్యాంగులు హోమ్ ఓటింగ్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రకటన తేది నుండి ఫారం-12 డి దరఖాస్తులను పంపిణీ చేయగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి ఎన్నికల నిబంధనల మేరకు అవకాశం కల్పించడం జరుగుతుందని, ఈ నెల 3 నుండి 8వ తేదీ వరకు జిల్లాలో జరుగనున్న హోమ్ ఓటింగ్లో భాగంగా మంచిర్యాల శాసనసభ నియోజకవర్గంలో ఈ నెల 4, 5 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని, హోమ్ ఓటింగ్ సంబంధిత సమాచారాన్ని ఎస్.ఎం.ఎస్.లు, బూత్ స్థాయి అధికారులు, ఫోన్ కాల్స్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, హోమ్ ఓటింగ్ సమయంలో ఎన్నికల అధికారులు, వీడియోగ్రఫీ గోప్యత నిర్వహించాలని, సహాయకుల ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో వారి వద్ద నుండి గోప్యతతో పాటు ఇతరులు ఎవరికి సహాయకులుగా లేమ అనే అంశాలపై డిక్లరేషన్ తీసుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో అధికారులు వచ్చిన సమయంలో ఓటు హక్కు వినియోగించుకోలేకపోతే తిరిగి 2వ సారి వస్తారని, అప్పుడు కూడా ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో ఓటు వేసే అవకాశం ఉండదని, హోమ్ ఓటింగ్ సిబ్బందికి అనాక్సర్-10పై శిక్షణ అందించాలని తెలిపారు. అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం జరుగుతుందని, ఇందు కొరకు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు ఎస్.ఎం.ఎస్. ద్వారా అందుతాయని, ఈ నెల 3 నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఫారం-13ఎ-డిక్లరేషన్, 13బి-బ్యాలెట్ పేపర్, 13సి- బ్యాలెట్ కవర్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగించుకోవడం జరుగుతుందని, జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అనాక్సర్-5 సక్రమంగా ఉండేలా ఆయా కేంద్రాలలోని తహశిల్దార్లు పరిశీలించాలని, 13ఎ, 13బి వరుస సంఖ్యలను పరిశీలించాలని, సహాయ రిటర్నింగ్ అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా ఫెసిలిటేషన్ కేంద్రాలలో జరిగే పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పర్యవేక్షించాలని, తహశిల్దార్లు ప్రతి రోజు బ్యాలెట్ సంబంధిత నివేదికను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి .. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

**మంచిర్యాల ప్రతినిధి,02, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సారించి పకడ్బందీగా నిర్వహించాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్, హైదరాబాద్ నుండి ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికల సమయంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని తెలిపారు. పోటీలో ఎక్కువ మంది అభ్యర్థులు ఉన్న నియోజకవర్గాలకు అదనపు బ్యాలెట్ యూనిట్లు చేరుకున్నాయని, ఈ.వి.ఎం., బ్యాలెట్ యూనిట్ల ప్రథమ స్థాయి పరిశీలన పూర్తి చేసి ర్యాండమైజేషన్ నిర్వహించాలని, విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం ఈ నెల 8వ తేదీ నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు అందించాలని తెలిపారు. పోలింగ్ రోజు కంటే ముందుగానే 100 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఓటరు అందేలా, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఆహారం, ఇతర వసతులు కల్పించాలని, సకాలంలో పోలింగ్ ప్రారంభించాలని, పోలింగ్ కంటే ముందు కనీసం ఇద్దరు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో మాకోపోల్ నిర్వహించాలని, పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు పని చేయని పక్షంలో నూతన యంత్రాలు ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి-విజిల్ యాప్ వినియోగంపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సైలెన్స్ పీరియడ్లో ఎటువంటి నగదు, మద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, అకౌంటింగ్ బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న, చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించాలని సూచించారు.

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డి.సి.పి. అశోక్ కుమార్తో కలిసి మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నామని, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి ఓటరు ప్రభావిత అంశాల నియంత్రణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, కంట్రోల్ రూమ్, సి -విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తుతో పాటు పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




# పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ,02, సూర్య మేజర్ న్యూస్ :**

లోకసభ ఎన్నికలు-2024 నేపథ్యంలో 002-పెద్దపల్లి (ఎస్.సి.). పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో గల మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా పంచాతీయశాఖ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి వెంకటేశ్వర్రావుతో కలిసి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్సభ ఎన్నికల నిర్వహణలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి ఈ నెల 13వ తేదీన పోలింగ్ జరుగనుందని, అత్యవసర సేవలు అందిస్తున్న వారు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించి హైదరాబాద్కు పంపించవలసి ఉన్నందున ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం జిల్లాలోని 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఫారం-12 ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రం వివరాలు ఎస్.ఎం.ఎస్. ద్వారా అందుతాయని, ఈ నెల 3 నుండి 8వ తేదీ వరకు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ వివిధ విభాగాల పర్యవేక్షకులు, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, ఎన్నికల విభాగం అధికారులు, జిల్లా పంచాయతీ శాఖ కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

